# మూగ మనసు

మండపాటి వెంకట్రాజు



సంస్థానాలు, రాజ్యాలు, జమీందారీలు పోయి కాలక్రమేణా అస్తిపాస్తులన్నీ తరిగిపోయినా జమీందారులు మాత్రం మిగిలి వున్నారు. అలాంటిదే ఒక కుటుంబం రాజా భువనసుందరరెడ్డిది. నల్లగొండ జిల్లాలో జాతీయ రహదారి మీదనున్న సూర్యాపేట కనతి దూరంలో గల రామాపురం ఆ మాజీ జమీందారు గ్రామం.

పెళ్ళిళ్ళ సీజనొచ్చేసింది. స్కూళ్ళకూ, కాలేజీలకూ సెలవులు. మండు టెండలు వచ్చాయి. రహదారులన్నీ పెళ్ళిబళ్ళ సందడితో, క్రిక్కిరిసిన బస్సులు, టూరిస్టులు, ట్రాక్టర్లతో నిత్యం రద్దీగా వుంటున్నాయి. నిప్పులు కురిసే ఎండ, వడగాడ్పులను సైతం లెక్కచేయక జనం పిల్లాపాపలు, సామానుతో ప్రయాణం చేస్తున్నారు. వేసవివల్ల కలిగే తాపం తీర్చే సోడాబుడ్ల కీచు మోతలు, పెళ్ళీసీజను గుర్తుచేసే బ్యాండు సన్నాయి, మైకుల రణగొణ ధ్వనులతో ప్రతి పల్లే, పట్టణమూ హడావిడిగా వున్నాయి

భువనసుందరరెడ్డి గారింట్లో వివాహ వేడుకలకై అలంకరణలు చేస్తున్నారు. రంగులు, సున్నాలు వేసేవాళ్లు వేస్తున్నారు. వంటలకై పొయిలు, పాకలు వేస్తున్నారు. ఇంటిముందు పందిళ్ల, షామియానాలు తయారవుతున్నాయి అయిదెకరాల సువిశాల ప్రదేశంలో

రాజాగారి భవనం ఆ గ్రామానికి మకుటంలా వుంది.

రాజాగారి ఏకైక సంతానమయిన శ్యాంసుందరరెడ్డి వివాహం వారంలో జరుగనున్నది

భువనసుందరరెడ్డి ధోతి, బనీనుపై వున్నాడు. మీద తువ్వాలున్నది. పాలేర్లకు పనులు పురమాయిస్తున్నారు వరండాలో వాలుకుర్చీలో కూర్చుని రాజాగారి సతీమణి బియ్యం పప్పులు తయారీలో వుంది. ట్రాక్టరు విధీ విరామం లేకుండా కుర్చీలు, బల్లలు, కట్టెలు వగైరాలు చేరవేస్తున్నది. మొత్తంమీద పెళ్లిపనులు తీవ్రతను సంతరించుకున్నాయి.

కాలక్రమేణా హరించిపోగా మిగిలిన భూమి యింకా వంద ఎకరాలకు తక్కువ లేదు. అరువది ఎకరాలు మెట్ట. పదెకరాలు చెఱువుకింద మాగాణి అయిదు కరంటు బావులకింద నిమ్మ, చెఱకు, వరి పంటలు పండిస్తారు. నభైల ఏభై పుట్ల వడ్లు, నవధాన్యాలు పండుతాయి.

శ్యాంసుందరరెడ్డి పొలం పనులు త్వరత్వరగా ముగిస్తున్నాడు వరి కుప్పలు నూర్పిస్తూ పొలాల దగ్గర వున్నాడు.

అయిది రోజులు గడిచినవి ఇపుడు రెడ్డిగారి భవనం సర్వాలంకారాలతో దివ్యంగా దేవేంద్ర భవనంలా వుంది. రత్నఖచిత సింహాసనంలా వెలుగులు విరజిమ్ముతూంది. బంధువులు ఒక్కొక్కరే చేరుతున్నారు. పిల్లాపాపలు, స్త్రీలతో సందడిగా వుంది.

యువరాజు శ్యాంసుందరరెడ్డి ఏకైక సంతాన మవడం మూలాననూ, ఐశ్వర్యవంతుల పుత్రరత్నమవడం మూలాననూ, గారాబంగా పెరిగాడు. బి.యే. వరకు చదివాడు. వృద్ధాప్యంవలన ఆస్తిపాస్తుల వ్యవహారం, వ్యవసాయం తను చూసుకోలేక రాజాగారు కుమారుడికి అప్పజెప్పి ఇంటిపట్టునే వుంటున్నారు.

చదువుచుండగానే కుమారుడికి కొన్ని సంబంధాలు వచ్చాయి. చదువైపోయే వరకు వివాహంచేసుకోనని చెప్పటంవల్ల ప్రయత్నాలు విరమించారు.

చదువైపోయి, పెత్తనం వచ్చినది మొదలు సంబంధాలు వస్తున్నవి తొందరేమిటని యువరాజుగారు వివాహం దాటవేస్తున్నాడు.

కుమారుడు యువకుడయ్యాడు. చదువుసంధ్య లున్నవి. అన్నీ నిర్ణయించుకోగల పరిజ్ఞానం కలదని మిన్నకున్నా డిన్నాళ్లు.

కాలం గడుస్తున్నకొలదీ వివాహప్రసక్తి రాగానే తప్పించుకు తిరగడం కొంత మనస్తాపాన్నే కలిగించింది రాజాగారికి. పైగా అక్కడక్కడా చిల్లరమల్లర తిరుగుళ్లు తిరుగుతున్నాడని ఆ నోటా యీ నోటా వినడం జరిగింది.

పనుంమీద పట్నం వెళ్లినపుడు

జూదం, త్రాగుడు, వేశ్యగృహాల చుట్టూ తిరుగుడు వగైరాలన్నీ చేస్తున్నాడని చెవినిపడింది. కూలిపనులకి వచ్చే పడతులపై చెణుకులు విసరడం, సరసాలాడడం పాలేర్లద్వారా తెలిసింది.

“వాడు పాడైపోతున్నాడండి! త్వరగా పెళ్లి చేయండి,” అని రాజావారి సతీమణి పోరుపెడుతూనే వుంది. తనకూ ఆరోగ్యం అంతంత మాత్రానే వుందని వత్తిడిచేసి ఎట్టకేలకు యీ సంబంధానికి ఒప్పించారు.

వధువు అక్కడికి దగ్గరలోనే వున్న రంగాపురం వాస్తవ్యుడు రామయ్య కూతురు. తనోసారి పట్నం వెడుతూ దారి మధ్యలో మోటారు సైకిలు చెడిపోగా సేదదీర్చుకుందుకై తెలిసినవాడని రామయ్య ఇంటికి వెళ్లాడు రాజాగారు. అప్పుడే వాళ్లమ్మాయి సుశీలను చూడడం తటస్థించింది.

అమ్మాయి అందంగా కుందన బొమ్మలా వుంది. పదవ తరగతి వరకు చదివింది. రైతుబిడ్డవడం మూలాన ఇంటిపనులు, పొలం పనులలో ఆరితేరినదయింది ఆ అమ్మాయి తనకెంతగానో నచ్చింది.

రాజాగారు కోరాలేగాని కళ్లకద్దుకుని చేస్తాడు రామయ్య అనుకున్నాడు. కాని యీ రోజుల్లో పిల్లవాళ్లు ఒకరికొకరికి నచ్చనిది వివాహాలు జరగవుగా.

కట్నకానుకలు అవసరంలేదు. తలచుకుంటే మరో మాజీ జమీందారు సంబంధమయినా, మంత్రుల కూతురైనా తేగలడు. తన దాబు, దర్పం, ఆస్తిపాస్తులముందు రామయ్య తనతో సరితూగలేడు. పిల్ల చదువుసంధ్యలు, పనిపాటలు కలిగి ఇంటిని, భర్తను సరిదిద్దుకురాగల దక్షత కలిగినదని వూహించాడు. అయినా తానేమని కోరగలడు! అందుకు ఒక ఉపాయమాలోచించాడు.

చెడిపోయిన మోటారు సైకిలు నక్కడే వదిలి రామయ్య బండి కట్టించుకుని వెళ్లి పనిచూసుకువచ్చాడు. రామాపురంకు బస్సు సౌకర్యం లేదు. అయిదు మైళ్లు నడిచి యడవల్లివద్ద బస్సు ఎక్కాలి.

మోటారుసైకిలు రిపేరు చేయించి తెప్పించు నెపంతో శ్యాంసుందర్‌ను రంగాపురం పంపించాడు. ఆ సమయంలో సుశీలను చూస్తే తప్పక వాడికి నచ్చుతుందని భావించాడు.

ఆశించినట్లే జరిగింది. రాగానే శ్యాంసుందర్‌ను తండ్రి అడిగాడు. “ఆ రామయ్య కూతురెలా వుందిరా?” అని అతను మౌనం వహించాడు. మొదటి చూపులోనే ఆ పిల్ల తన మనసును దోచుకున్న విషయం తలంపుకు వచ్చింది.

చేసుకుంటే అలాంటి పిల్లనే వివాహం చేసుకోవాలనిపించి మధురోహల్లో తేలియాడాడు. తను బెట్టుసరి చూపాలనుకున్నాడు. అందుకే తండ్రి రెట్టించి

అడుగగా "ఆఁ బాగానే వుంది. అయితే ఏమిటి ?" సంశయం వెలిబుచ్చాడు.

"ఏమీ లేదు. నీకు నచ్చితే వీకిచ్చి పెళ్లి చేద్దామనుకుంటున్నాను." సందేహ నివృత్తి చేశాడు.

"అయితే మాత్రం వాళ్ల తాహ తేమిటి? మన తాహాతేమిటి? మన పాలేరుతో సమానమయినవాడి కూతు ర్నెలా చేసుకోగలం ?" అన్నాడు.

"ఔను నిజమే. కాని, మన స్థితిగతుల కనుకూలంగా నడుచుకోగల దక్షురాలుగా అతని కూతురు కన్పిస్తుంది."

"చదువుకున్నవాడివి. జమీందారు బిడ్డవి, చూస్తూ చూస్తూ, ఆ పల్లెటూరు పైతును కట్టుకుంటే అందరూ నవ్వుతారు" అన్నాడు.

"అదికాదురా బాబూ! మారుతున్న కాలంలో మనమూ మారాలి పరిస్థితుల నర్థంచేసుకొని నే పీ నిర్ణయానికి వచ్చాను. పాతకాలం వాడివి. యువకుడి వయిన నీవనవలసిన మాటా యిది. నవ్య సమాజంలో పెరిగిన నీవేమో పాతకాలం మాట మాట్లాడుతున్నావు" అని బాధపడ్డాడు రాజావారు.

"ఎంత చదువుకున్నా మన అంతస్తును వదులుకోరం మంచిది కాదని నా భావన. అయినా నీ పిల్లను మా కివ్వమని మనమే ముందు ఎలా అడగగలం ?" అంటూ అనుమానం వెలిబుచ్చాడు శ్యాం సుందర్.

దానితో అతని కిష్టమేనన్న అర్థం బయటపడింది. వెంటనే అందుకున్నాడు తండ్రి, "మనకు పిల్ల ముఖ్యం అతని అంతస్థుతో మనకేంపని? రోజులు మారాయి పిల్ల మనకు నచ్చినపుడు మనమే అడగడంలో తప్పులేదు."


"మన తాహతును మరచి అతనితో వియ్యమందడమేకాక పైగా మనమే అడగడం సబబుగా అనిపించడంలేదు" అని సాగదీశాడు.

"ఆ రామయ్యకు తన తాహతు తెలుసు. అయినా మనమీ అభిప్రాయం కలిగి వున్నామని అతనికేం తెలుసు? ఇదంతా అనవసరం. ఒక్క మాట చెప్పు ముందా పిల్ల నీకు నచ్చిందా లేదా? నచ్చితే అన్ని విషయాలూ నేను చూసుకుంటాను." విసుగ్గా అన్నాడు.

ఇంకా సాగదీస్తే తండ్రి మానుకునే టట్లున్నాడని క్షణం ఆ పిల్లను జ్ఞాపకం చేసుకుని, తన కలలు ఫలించబోతు న్నందుకు సంతోషించి, "అలా అయితే మీ యిష్టమే నా యిష్టం" అంటూ వెళ్లి పోయాడు.

సంతోషంగా శ్వాస విడిచాడు రాజా వారు, యింత త్వరగా కుమారుడు పెళ్లికి అంగీకరించినందుకు.

ఒక ముఖ్య సలహాదారుడిద్వారా యీ విషయం రామయ్యకు కబురంపించాడు. తననే అడిగి చూడమని. దానికి రామయ్య "అమ్మో! అంత పేరాశ




నాకు లేదు. వాళ్ళెక్కడ, మన మెక్కడ? నక్కకు నాగలోకాని కున్నంత తేడా. నే చస్తే అడగను. శక్తికి మించిన ఆలోచన్లు చెయ్యడం మంచిది కాదు" అన్నాడు.

"అదికాదు రామయ్యా! వాళ్ళందరికీ మీ సుశీలంటే అమితమైన ఇష్టం నీ వడిగితే తప్పక వాళ్ళు ఒప్పుకుంటారు' అని ఎన్నో విధాల నచ్చచెప్పి వొప్పించాడు అచ్చలని కబురు రాజావారి చెవిని వేశాడు.

ఒకరోజు రామయ్య రాజావారింటికి వెళ్లాడు. మొదట బెట్టుసరి చూపినా తేలికగానే అంగీకరించాడు. ముందుగా పథకం వేసుకున్న విషయమే గనుక

కట్నకానుకలేమీ కోరలేదు. వాళ్ల యిష్టమయినవి పెట్టుకొమ్మన్నాడు. ఒక్కడే కుమారుడు కనుక వివాహం తన యింటిముందు జరగాలని పట్టు పట్టాడు. చివరకు ఒప్పుకున్నాడు రామయ్య.

రామయ్యవాళ్ల యింట ఆనందానికి అవధుల్లేవు ఊరూవాడా "పిల్లది అదృష్టవంతురాలు. కలలోనైనా అనుకోని సంబంధం దొరికింది" అని మురిసిపోయి ఘనంగా చెప్పుకున్నారు. రాజాగారి దంపతులు ఎలా సంతసించింవారు.

పంటంతా యిల్లుచేరింది. రెండు, మూడు లారీల ధాన్యం అమ్మి చేత నుంచుకున్నాడు. తన బట్టలూ, పిల్ల బట్టలూ శ్యాలుందరే తెచ్చుకున్నాడు. మిత్రులందరికీ ఆహ్వానాలు పంపించుకున్నాడు. పెళ్లి కవసరమయిన వస్తు సామగ్రి అంతా ట్రాక్టరుతో వెళ్లి సూర్యాపేటలో తెచ్చాడు.

* * *

ఆరోజే పెళ్లి బంధువులొకరొక్కరే వస్తున్నారు. పెళ్లి వాతావరణం నూటికి నూరుపాళ్లు వచ్చింది. భవనం స్వర్గ లోకంలో పెళ్లిమంటపంలా కన్పిస్తున్నది. రంగు రంగుల అలంకరణలతో, తోర ణాలతో, విద్యుద్దీపాలతో దేదీప్యమా నంగా వెలిగిపోతోంది.

మైకు, బ్యాండు మేళాల మంగళరవా లతో, పిల్లల కేరింతలు, పేరంటాళ్ల గాజుల గలగల శబ్దాలతో పెళ్లిల్లు మన స్సులకు ఆమందానందాన్ని, అహ్లాదాన్ని కలిగిస్తున్నది.

క్రితంరోజే పెళ్లి పిల్లను తీసురాను బంధుమిత్రులతో పది ట్రాక్టర్లు రంగాపురం వెళ్లాయి. పెళ్లి కుమారుడిని చేశారు శ్యాంసుందర్‌లో పెళ్లికళ కొట్టవచ్చినట్లుంది. మిత్రులతో నవ్వుతూ తిరుగుచున్నాడు.

వేకువనే లేచి, కాఫీ ఫలహారాలు సిద్ధంచేశారు బంధుమిత్రులు పంక్తులుదీరి పేవిస్తున్నారు. ధాన్యపు విల్వవుంచే హాలును ఖాళీచేయించి పరదాలు వేయిం చారు. శ్యాంసుందర్ స్నేహితులటజేరి పేకలో నిమగ్నులైనారు. మధ్య మధ్య జోకులు, నవ్వులు, సిగరెట్ల పొగలు వారి తన్మయత్వంలో వారున్నారు. ఎవరి పనుల్లో వాళ్లు తలమునకలై తిరుగు తున్నారు.

ఫలహారాలయ్యేవరకు పదకొండు గంటలయింది. వెంటనే భోజనాలకు లేపుతున్నారు. వచ్చేవాళ్లు వస్తున్నారు. పోయేవాళ్లు పోతున్నారు.

శ్యాంసుందర్ మిత్రబృదం 2 గంట లకు పేకాట చాలించి భోజనాలకు తయా రయ్యారు.

శ్యాంసుందర్ కన్పించలేదు. పెళ్లి కొడుకెక్కడని ఆరాతీస్తున్నారు. "ఎక్కడో వుండివుంటాడు, మీరు కానీ వ్వండని" రాజావారు అన్నా వినిపించు కోవడం లేదు. ఎవరినడిగినా 'ఇక్కడే వుండె. యిప్పుడే వుండె' వంటున్నారు. రాజాగారి భార్య పార్వతమ్మగారు గాభరా పడిపోతున్నారు. 'ఎక్కడికెళ్లాడో వెత కండి' అని పాలేళ్లను కేకలేస్తున్నాడు రాజాగారు.

ఇంత జరుగుతున్నా భోజనాలవు తూనే ఉన్నాయి. మిత్రబృందం మాత్రం కూచోలేదు. తిరిగి పేకాటలో చేరిపో యారు. వెళ్లినవాళ్లు వెళ్లినట్లు 'కన్పించ లేదు' అని తిరిగివస్తున్నారు.

సాయంత్రమయింది. ఎట్టకేలకు శ్యాంసుందర్ మిత్రులకు నచ్చచెప్పి భోజనాలు చేయించారు పెళ్లిపిల్లను తీసుకురాను వెళ్లిన ట్రాక్టర్లు వచ్చాయి. వాళ్లకు విడిదిగా ఓమధ్యతరగతి రైతు వెంకటరెడ్డి యిల్లు యిచ్చారు. భోజన తాంబూలాలు పంపించారు.

పెళ్లికొడుకు జాడ తెలియలేదు. ఈ విషయం పైకి పొక్కకుండా కట్టుదిట్టం చేసి వెదికే ప్రయత్నాలు కొనసాగిస్తూనే

ఉన్నారు రాజాగారు. లగ్నానికి సమాయత్త మవుతున్నారు.

శ్యాంసుందర్ స్నేహితులు బంధువుల యిళ్లు, బావులవద్ద, చెఱువు, నిమ్మతోటలవద్ద గాలించారు. అయినా అతని జాడ తెలియలేదు. రాజాగారికి కంగారు పుట్టింది. 'వీడేమైనట్లు? పెళ్లి సమయం దగ్గరయింది. చెప్పా, చెయ్యకుండా ఎక్కడికెళ్లినట్లు? నల్గురిలో నగుబాట య్యేట్లుంది' అని కొడుకుపై విసుగు, కోపం కలిగినవి. అయినా తమాయించుకుని వెదకిస్తూనేవున్నాడు.

గంటలు, నిమిషాలు శరవేగంతో గడచిపోతున్నాయి. ఏ వాగినా కాలచక్ర మాగదుగా!

ఈ లోగా ఒక విషయం బయట పడింది. షెడ్డులో వుండవలసిన మోటారు సైకిలు లేదు. ఎదో స్ఫురించిన వాడిలా నమ్మినబంటు అయిన పాలేరు రంగడ్ని పిలిచి చెవిలో ఏదో చెప్పి పంపించాడు రాజాగారు. వాడు చాకులా ట్రాక్టరు తీసుకుని దూసుకుపోయాడు.

* * *

"చుక్కమ్మా! ఓ చుక్కమ్మా" అంటూ రంగడు సూర్యాపేటలో ఓ ఇంటి ముందు నిలబడి పిలిచాడు.

"ఓ" అంటూ ఓ పడతి బయటకి వచ్చింది. "అరె రంగా నువ్వా! ఏంటి! ఏంగావాల?"

"మా సినబాబుగారొచ్చేరా యీ వేళ?"

"ఎందుకు? ఏంటి కత?" ఆశ్చర్యంగా పలికింది.

"ఏంటి కతని నెమ్మదిగ అడుగుత యేంది. ఇయ్యేల చిన్నయ్యగారి పెళ్లి గద. ముహూర్తం దగ్గర కొచ్చింది. యీయనగారెటో ఎల్లాడు. అవతల పెద్దయ్యగారు కంగారుపడిపోతున్నారు. ఏంది సెప్పు వచ్చిండా లేదా?" భయంతో అడిగాడు

"అం.... వచ్చిండు. ఇప్పుడే పోయిండు గదా! ఏలే?" నవ్వుతో బదులిచ్చింది చుక్కమ్మ.

గిరుక్కున వెనుదిరిగి [illegible] రంగడు శ్యాంసుందర్ రెడ్డి [illegible] సిగరెట్లు తీసుకుని [illegible] అగి యజమాని గురించి [illegible] పచ్చి పెళ్లి [illegible] తను బీడి ముట్టించి ఓ [illegible]లాగి పొగ పోయాడు.

ట్రాక్టరు గంటలు, మైళ్లు లెక్క చేయక జీపులా దూసుకుపోతుంది రామాపురంవైపు. పి డబ్ల్యూ డి రోడ్డు దిగి మట్టిరోడ్డుకు మళ్లించాడు.

కొందరు పాలమ్ముకునేవాళ్లు దారి వెంట కనిపించారు. ట్రాక్టరాపి ఎక్కించుకున్నా డందరినీ. వాళ్ల నడిగాడు "ఈ దారంట మా సినబాబేమైనా మోటారు సైకిలుమీద ఎల్లారా?" అని. వారిలో ఓ వయస్కురాలు లక్ష్మమ్మ "అం!....

ఎల్లిపోక్తే వుంది శాన జోరుగా. ఓ మోటారుసైకిల మీతే ఎల్లింది. సరిగ్గ గుర్తుపట్టలేదనుకో సీకట్లో" అంది. "అదేంది రంగా యియ్యేల మీ సిన్నయ్య గారి పెళ్లి గదరా. ఆయన గోరెక్కడ తిర్గుతున్నారు?" అనుమానం వచ్చి అడిగింది.

"అవు... వుంది లే" అంటూ పర ధ్యానంగా జవాబిచ్చాడు. ఆలోచనలో పడ్డాడు. 'ఇప్పుడు యీళ్లకెందుకీ విషయం జెప్పాలా. అయినా సిన్నయ్య గారేంటి యిట్ట పనిసేత్తన్నారు. పెళ్లివది లేసి వూళ్లు తిర్గుతున్నారు?' ట్రాక్టరు ఊపుగా పోతూ పురం చేరింది.

ట్రాక్టరు షెడ్డులో పెడ్తుండగా రాజావారు అక్కడికి వచ్చి, "ఏమైందిరా? ఏమయినా కన్పించాడా?" అని అడిగాడు.

"ఏడేంటయ్యగారు బాబుగారు రాలేదా? సూర్యాపేట ఎల్లి యిప్పే తిరిగి వచ్చినట్లు రంగడు సెప్తున్నారు." అను మానంతో అన్నాడు.

ముహూర్తం యింకో అరగంటలో పడింది. రాజావారికి గాభరా ఎక్కువ యింది అవతల పెళ్లివాళ్ల తొందర ఎక్కువయింది. భవనమంతా గుసగుస లతో నిండిపోయింది. పార్వతమ్మగారో గదిలో ఏడుస్తూ కూర్చుంది.

పెళ్లి కొడుకుకై ఏ పనీ అవక లగ్నానికి కావలసిన ఏర్పాట్లన్నీ కొన సాగుతూనే వున్నవి.

రాత్రి భోజనాలవుతున్నవి. దాదాపు అయిపోవచ్చినవి.

చివరిసారిగా తోటల దగ్గర చూచి రమ్మని రంగడికి పురమాయించాడు రాజావారు. అతను వెళ్లబోతుండగా "నడిచి వెళ్తే ఎపుడొస్తావురా. ట్రాక్టరు తీసుకు వెళ్లు. అంతటా వెదకి త్వరగా రా!" అన్నాడు. వెళ్లేవాడల్లా ఆగి ట్రాక్టరు తీసుకువెళ్లాడు

పెళ్ళిపనుల వత్తిడివలన నిమ్మ, చెఱకుతోటలవద్ద వుండే కాపలావాళ్లను కూడా యింటివద్దనే పనియోగించు కుంటున్నారు. ట్రాక్టరు నిమ్మతోటవద్ద ఆగింది షెడ్డుకు తాళంవేసి వుంది. తోటలోకి వెళ్ళి టార్చిలైటు సహాయంతో ప్రతి చెట్టుకిందా వెదికాడు రంగడు. పెళ్ళికొడుకు ఎక్కడా కన్పించలేదు.

ట్రాక్టరును చెఱకుతోట బావివైపు పోనిచ్చాడు రంగడు. ట్రాక్టరు హెడ్ లైటు వెలుగు పడినంత మేర చూపులు నిగిడించి మనిషి జాడకై చూస్తున్నాడు. అల్లంత దూరాన వుండగానే మనిషి జాడకై చూస్తున్నాడు. అల్లంత దూరాన వుండగానే షెడ్డుకు దగ్గరలో ఓ చెట్టు కింద మోటారుసైకిలు కనబడింది.

రంగడికి ప్రాణం లేచివచ్చింది. "హమ్మయ్య!" అని నిట్టూర్చాడు. ట్రాక్టరు మోటారుసైకిలు పక్కనే పెట్టి షెడ్డువైపు వెళ్లాడు.

గది తలుపు తెరచి వుంది. లైటు



వేసి చూశాడు. ఎవరూ లేరు. గదిలో వుండవలసిన మంచం లేదు.

దగ్గరలోనే పశువుల కొట్టం వుంది. పాడికై జెర్సీఆవులను పెంచుతున్నారు. ఎడ్లు, చిల్లర దూడలకు వేరుగా అడ్డు గోడ వుంది. లైటు వెలిగిస్తూ లోపల జొరబడినాడు. పశులను కట్టివేసి మేత వేసి యిళ్లకు చేరారు పాలేళ్లు. నెమరు వేస్తూ పడున్నవి పశులు. ఒక మూల మంచం కనబడింది. దానిపై తన చిన యజమాని ముఖం అటువైపుగా పెట్టి పడుకున్నాడు. రంగనికి పట్టరాని సంతోషం కలిగింది. 'ఎట్టకేలకు దొరి కారు' అనుకుంటూ, 'బాబుగారూ! బాబు గారూ!' అంటూ పిలిచేడు. పలుకలేదు. నిద్రిస్తున్నాడేమోనని కదిలించాడు. కదల లేదు. ఏదో వెగటువాసన గుప్పున వచ్చింది.

రంగడి గుండెలు దడదడలాడాయి. బలవంతాన శరీరాన్నిటు మళ్ళించాడు. 'బాబుగారూ' అంటూ కెవ్వున కేక వేశాడు. నోటినుండి నురగలు వస్తున్నవి. మంచం పక్కనే బొలాలకు కొట్టే ఎండ్రిన్ డబ్బా కనిపించింది. 'అయ్యో బాబోయ్ ఎంత పన్జేసేరండి బాబుగారూ!' అంటూ గుండెలు బాదుకున్నాడు.

ఎంత మాత్రం ఆలస్యం చేయక బలవంతాన శ్యాంసుందర్‌ను లేపుకుని భుజాన వేసుకుని ట్రాక్టరు తొట్టిలో పడుండజేశాడు.

శరవేగంతో ట్రాక్టరును గ్రామం వైపు పరుగెత్తించాడు. ఆలోచనలో పడ్డాడు 'ఇప్పుడీ స్థితిలో సిన్నయ్య గారిని ఇంటికి తీసుకెళ్తే గందరగోళ మౌతుం. ఎవరికీ తెలియకుండా సూర్యాపేట డాక్టరు దగ్గరకి తీసుకెళ్ళాలి కాని పెద్దయ్యగారికి తెలియకుండా ఎలా? ఏమైనా గాని' అని గ్రామం ముందర ట్రాక్టరాపి పరుగు పరుగున పెళ్ళిల్లు చేరాడు.

యజమాని గేటు దగ్గరనే గడియ గడియకు గడియారం చూస్తూ దారివైపు చూపులు సారించి కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్నాడు.

సంగతెలా తెలపాల అని రంగడికి భయం పట్టుకుంది. బితుకు బితుకు మంటూ అడుగులో అడుగువేస్తూ గేటు చేరాడు.

'ఏరా రంగా! కన్పించాడా? ట్రాక్టరేదీ నడిపొస్తున్నావ్,' అని ఆతురతతో ప్రశ్నలు కురిపించాడు. వంచిన తల ఎత్తలేదు రంగడు. మౌనంగా చేతులు కట్టుకు నిల్చున్నాడు.

'ఏమైందిరా మాట్లాడవ్' అంటూ చర్రున జుట్టుపట్టుకుని తల పైకెత్తాడు. విషణ్ణవదనంతో అశ్రువులు జలజలా రాలుతుండడం కన్పించింది.

'ఒరే రంగా ఏమైందిరా! చెప్పరా! ఎందు కేడుస్తున్నావ్' భయం ముప్పిరి గొన అడిగాడు.

'ఏం జెప్పమంటారు సామ్యా! సిన్నయ్య గారు ఎండ్రిన్ తాగి చెరుకుతోటకాడ పశువుల దొడ్లో పడున్నాడయ్యా' వణుకుతూ, ఏడుస్తూ చెప్పాడు.

'ఆ!' అంటూ నోరెళ్లబెట్టాడు రాజావారు.

'ఒరే బాబూ! ఎంత పని చేశావురా! నా తండ్రీ! నీకేం కష్టం మొచ్చిందని ఎండ్రిన్ తాగావురా!' అని వాపోయి, 'ట్రాక్టరెక్కడుందిరా! పద పోదాం.'

'రండయ్యగారూ! బాబుగార్ని ట్రాక్టర్లో వేసుకువచ్చాను. యింటికొస్తే గందరగోళ మవుద్దని వూరుముందర వదిలి వచ్చిన. మనం యిపుడు తొందరగ డాక్టరు దగ్గర కెళ్లాల,' అంటూ పరుగు లంకించుకున్నాడు. అన్నీమరచి రాజా భువనసుందరరెడ్డి వీధులవెంట పరుగెడుతున్నాడు. గుర్తించిన ప్రజ విస్తుపోయి

చూస్తున్నారు. ఏమైందోనని కుర్రకారు వారివెంటబడ్డారు.

వెళ్లేలోగానే డ్రాక్టరు స్టార్టయి వెళ్ళిపోవడం చూసి వెనుదిరిగారు.

* * *

డ్రాక్టరు డాక్టర్ రాజారావు నర్సింగ్ హోము దగ్గర ఆగింది రాజావారు మొదలు నరికిన చెట్టులా కొడుకుపై బడి ఏడుస్తున్నాడు రంగడు దిగి, "పడుండయ్యగారూ, పొయ్యం పట్టండి, క్రిందకు దించుదాం" అన్నాడు. అతి ప్రయాసతో దింపి లోపలికి మోసు కెళ్లారు.

సమయం రాత్రి 9 గంట లయింది డాక్టరు వెళ్ళే ప్రయత్నంలో వున్నాడు. స్పృహలేని వ్యక్తిని రావడం చూసి ఆగిపోయాడు. 'బాయ్! యిలా రా. వారికి సాయం పట్టు. పేషంటు నా బల్ల మీద పడుకోబెట్టండి' అన్నాడు. బాయ్! వచ్చాడు. చెప్పినట్లే వాళ్లు చేశారు.

"అరె! మీరా రాజాగారూ! ఏమైంది మీ అబ్బాయికి?" అంటూనే పేషంటును పరీక్షించ ఉద్యుక్తుడయ్యాడు

'ఏం చెప్పాలండి మా ఖర్మ యిలా కాలింది. పొద్దున్నే కన్పించకుండా పోయాడు వెదకి వెదకి వేసారిపోయాము. చివరకు బావిదగ్గర యీ స్థితిలో దొరికాడు డాక్టరుగారూ! నాబాబు బ్రతుకుతాడంటారా' ఉద్విగ్నంతో రోదిస్తూ అడిగాడు

డాక్టరు పరీక్షించడంలో నిమగ్నుడయ్యాడు. 'ఫర్వాలేదు గాని మీరు ముందు గదిలో కూర్చోండి. బోయ్! ఆ ఆక్సిజన్ సెట్టు యిలా పట్టుకురా," కేకేశాడు బోయ్ అటు ఇటు పరుగులు తీస్తున్నాడు వాంతిచేయించేందుకు ప్రయత్నిస్తున్నాడు ఇంజక్షనిచ్చాడు.

బయట గదిలో తల ఒడిలో పెట్టుకుని కుమిలిపోతున్నాడు రాజాగారు. రంగడు గడగడా వణుకుతూ నిల్చున్నాడు.

నానా తంటాలు పడి డాక్టరు వాంతి చేయించాడు. ఆక్సిజను యిచ్చి, చేతులు కడుక్కుని తుడుచుకుంటు బయటకు వచ్చాడు

రాజాగారు లేస్తూ "డాక్టరుగారూ నా బాబు నాకు దక్కుతాడా?" గద్గదకంఠంతో అడిగారు.

డాక్టరు తటపటాయిస్తూ "వాంతి చేయించాను ఒకగంట చూడాలి ఈలోగా నేనేం చెప్పలేను. అయినా మీవాడి కొచ్చిన కష్ట మేమిటి? ఎందుకిలా చేశాడు?" అడిగాడు.

"ఏమోనండి. వాడికేసమస్య వున్నట్లు నాకు తెలియదు. అటువంటి వేవీ రాకుండానే పెంచాను. ఎందుకిలా చేశాడో తల బద్దలుకొట్టుకున్నా అర్థంకావడం లేదు."

"అది కాదండీ! ఏదైనా ప్రేమ వ్యవహారంలో చిక్కుకున్నాడేమోనండి. ఈ కాలపు పిల్లలే యింత. వెర్రి

వ్యామోహంలో పడి జీవితాన్ని దుఃఖ మయం చేసుకుంటాడు..."

"అబ్బాయిగారి దేదైనా ప్రేమంటే చెప్పే స్వేచ్ఛ పోతుంది డాక్టర్! ఎటూ అర్థం కాకున్నది." రాజాగారు విశదపరిచారు.

* * *

అక్కడ పెళ్ళింటికి ఉప్పెనలా యీ వార్త చేరింది. కలకలం బయల్దేరింది. గుసగుసలు లేచినవి. అటు యిటు చేరి విడిదింట్లో కూడా యీవార్త చేరింది. అసలేం జరిగిందో తెలియక జనం సతమత మవుతున్నారు, ఇరు వర్గాలవారు.

నాలుగయిదు ట్రాక్టర్ల నిండా జనం ఎక్కారు ట్రాక్టర్లు సూర్యాపేటవైపుగా దూసుక వస్తున్నవి.

* * *

"డాక్టరుగారూ!" అంటూ లోపల నుండి బోయ్ కేక వినపడింది. తుళ్ళిపడి హడావిడిగా లోనకెళ్ళారు ముగ్గురూ. చెప్పకుండానే పరిస్థితర్థమయింది డాక్టరుకు. జరిగిందేమిటో రాజావారూ, రంగడూ గ్రహించారు. "బాబూ" అంటూ మొదలునరికిన వృక్షంలా కూలబడిపోయారు రాజాగారు.

డాక్టరు చకచకా ఆక్సిజను పెట్టు తీసివేశాడు. రాజాగారికి ఇంజక్షనుచేసి రంగడి సహాయంతో బల్లపై పడుండబెట్టాడు.

విషయ మపుడే సూర్యాపేటంతా ప్రాకింది. పోలీసు లొచ్చారు. పది నిముషాల్లో రాజాగారికి స్పృహ వచ్చింది. కొడుకు శవానికో తెల్లటి వస్త్రం కప్పి వుంది.

"బాబూ అపుడే నీకు నూరేళ్ళు నిండిపోయా? నీకేం కష్ట మొచ్చిందని ఎంత పని చేశావురా! ఇంటిని శ్మశాన వాటిక చేశావేరా! నేనేమని వాళ్ళకు సమాధానం చెప్పేది. మీ అమ్మా నేనూ ఎలా బ్రతగ్గలమని నీవింతపని చేశావురా!" అంటూ హృదయ విదారకంగా విలపిస్తున్నాడు రాజావారు ఆ చుట్టుపక్కల పలుకుబడి గలవారు కనుక జనం మూగారు.

పోలీసులకు ధైర్యం చాలడం లేదు. డాక్టరే కల్పించుకుని, "రాజాగారూ! గతించినదానికి విచారించి లాభంలేదు. దీనికిగల కారణం తెలుసుకుని జరగవలసిన కార్యక్రమం చూడండి," అన్నాడు.

ఎట్టకేలకు హెడ్ కానిస్టేబులు ధైర్యంచేసి, "రాజాగారూ అసలేం జరిగిందో చెప్పండి. మేము ఎంక్వయిరీ చేస్తాము," అని నసుగుతూ పలికాడు.

రాజాగారు తమాయించుకుని జరిగినదంతా వివరించాడు.

హెడ్డు నిట్టూర్చి, "ఇందేదో రహస్యం దాగిఉంది. దాన్ని బయటకు లాగాలి" అని క్షణమాలోచించి "ఏరా రంగా! నీ కక్కడేమైనా అనుమానం

అనిపించిందారా?" ప్రశ్నించాడు ఫోజు పెట్టి.

"లేదండి, నాకట్లా సూడగనే దడ పుట్టుకొచ్చింది. బ్రతకట్ల ఎవరు వచ్చినా నేనేం సూడలేను," అన్నాడు.

హెడ్డు ఆలోచనలో పడ్డాడు. ఏదో తట్టిన వాడిలా "ఆఁ!... అయిడియా వచ్చింది. ఏయ్! 301 శవం జేబులో ఏమైనా కాగితాలు దొరుకుతాయేమో చూడు," ఆజ్ఞాపించాడు.

జనం అంతా వింతగా చూస్తున్నారు. డాక్టరు ఇల్లంతా నిండిపోయింది. గుసగుసలు, ఏడుపులు ఎక్కువయినవి. హెడ్డు అందరినీ కదలించి దూరంగా వుండండని బయటికి నడిపిస్తున్నాడు.

301 కానిస్టేబులు జేబులు వెతికాడు. ఒక జేబులో సిగరెట్, అగ్గిపెట్టె కొంత చిల్లర డబ్బు ఉన్నవి. మరో జేబులో కొన్ని చిల్లర నోట్లు, ఒక మడిచిన కాగితం బయటపడినవి.

"ఇదిగో సార్! యిందేదో కాగితం దొరికింది," అంటూ చంద్రమండలంపై అడుగిడిన మానవుడిలా ఫోజు పెట్టి హెడ్డు కందించాడు.

జనమంతా త్రైమాక్స్ సినిమా చూస్తున్నవారిలా నిల్చుండిపోయారు.

హెడ్డు కాగితం మడతలు విప్పాడు.

"నాన్నా! అంటూ సంబోధించి వుంది మీకే ప్రాణాప్రదాజాగారూ. చదవండి, మేమూ వింటాము," అందించాడు.

రాజాగా రందుకని చదవడం మొదలెట్టాడు, కనుల నిండా నీరు నిండగా గాద్గదికంగా.

నాన్నా!

నేనిలా నా జీవితాన్ని అంతం చేసుకుని మీకు పుత్రశోకం కలిగించి వెళ్ళిపోతానని కలలోనైనా అనుకోలేదు. అవసాన దశలో మిమ్మల్ని ఆదుకొని కుండా నిశ్చింతగా శేషజీవితాన్ని గడప వలసిన అవకాశాన్ని పోగొట్టాను. మీ కీర్తి ప్రతిష్ఠలు మన పూర్వులు కాపాడవలసిన నేను మన వంశాన్ని నిర్వంశంచేసి మీకు ఖేదం కలిగించి నందుకు నన్ను మన్నించండి.

ఈ విషమ పరిస్థితికి దారితీసిన కారణాలను క్లుప్తంగా వివరిస్తాను.

మీరు నన్ను చిన్నప్పటినుండీ అల్లారు ముద్దుగా పెంచి విద్యాబుద్ధులు చెప్పించారు స్వతహాగా ధనికులు మవడం వలన ఆర్థిక యిబ్బందనేది తెలియకుండా పెరిగాను. కోరినంత డబ్బందిస్తూ వచ్చారు.

ఒక విధంగా నన్నీ స్థితికి అదే దిగ జార్చింది. మీరు పంపే డబ్బును యిదే చ్ఛగా ఖర్చుపెడుతూ అనేకులను పెంచుకుని దురలవాట్లకు చేరువయ్యాను. చిత్తం వచ్చినట్లు స్నేహితులకు వెచ్చిస్తూ, కాలేజీ ఎగ్గొడుతూ, లెక్చరర్లను ఏడిపిస్తూ సిగరెట్లు త్రాగడం

పేకలాడడం వగైరాలన్నీ నేర్చుకున్నాను. డబ్బు మంచినీళ్లలా వృధా చేస్తూ మద్యానికి, మగువకు బానిసనయ్యాను. బియ్యే ఎలా పాసయ్యానో అర్థం కాదు. అస్తమానం ముఠా వెంట విడుకుని దాదాగిరి చెలాయించడం, సాయంత్రానికి మత్తుగా తాగి లాడ్జింగుల్లో మదవతులతో కాలం వెళ్ళబుచ్చుకుని, జేబులు ఖాళీకాగా ఎప్పుడో రూముకు చేరే వాడిని.

తానొకటి తలిస్తే దైవమొకటి తలుస్తాడు. విద్యాబుద్ధులు నేర్చుకుని మంచి పౌరుడిగా తయారయి తన కుటుంబానికి, గ్రామానికి, దేశానికి ఆదర్శ ప్రాయుడుగా పేరు తెచ్చుకోవాలని పిల్లలకు చదువు చెప్పిస్తారు తల్లిదండ్రులు కాని పిల్లలేమో నాలా బాధ్యతారహితంగా ప్రవర్తించి తమకే గాక, తలిదండ్రులకు, సమాజానికి హాని కరంగా తయారవుతున్నారు.

అలా నా పతనం మొదలయింది. అలవాటుపడిన ప్రాణం కనుక ఇంటికి చేరిన పిదప కూడా అవి వదలలేదు. ఏ వూరెళ్లినా మద్యం, మగువ పొందు లేనిదే వచ్చేవాడిని కాదు అందువల్ల ఎన్నో సుఖరోగాలు తారసపడేవి. వాటినుండి బయటపడేవరకు ఎంతో వ్యయప్రయాసలకు లోనయ్యేవాడిని

ఈలోగా సూర్యాపేటలో చక్కెమ్మ అనే వనిత వ్యామోహంలో పడి చాలా తగలేశాను. చెడుతిరుగుళ్లు చాలా తగ్గించాను. అయినా ఏ వూరన్నా వెళితే అన్నీ మరచి మగువల్కై వెదకి, వేటాడేవాణ్ణి.

ఆ విచ్చలవిడి తిరుగుడువలన ఎన లేని సుఖరోగాలవలన నా ఒళ్లు గుల్లయింది ఎన్ని మందులు వాడినా సిరయిపోయేవి అందుకే నే విన్నాళ్లూ పెళ్ళి వాటవేస్తూ వచ్చాను కొంత తిరుగుళ్లు తగ్గించుకుని స్థిమితంగా వుండి వివాహం చేసుకుంటే అన్నీ సమసిపోతా యని భావించి యీ పెళ్ళికి అంగీకరించాను. వివాహం నిశ్చయమైన పిదప ఒకనాడు డాక్టరుతో పరీక్షించుకున్నాను. అతనో వింత వార్తను బయటపెట్టాడు.

అదేమంటే అది ఒక మగవాడు భరించరానిది సుఖరోగాల అతిశయంవల్ల శాశ్వత వ్యంధత్వం ప్రాప్తించినదట అయినా మందులు వాడిచూడమన్నారు. కాని ప్రయోజనం లేకపోయింది పెళ్ళి దగ్గరవుతున్న కొలదీ నా గుండెల్లో రైళ్లు పరుగెత్త నారంభించాయి. తీవ్ర సంక్షోభానికి గురయ్యాను. ఎవరితో చెప్పుకోలేక, నాలో యిముడ్చుకోలేక కృశించిపోయాను. బయటపడి మీకీ విషయం చెప్పలేకపోయాను.

తీరా పెళ్ళిరోజు రానే వచ్చింది. నాలో అలజడి బయల్దేరింది. పెళ్ళి అపు చేయిద్దామనుకున్నాను. నా లోపం ఏమని బయటపెట్టుకోగలను? ఎలా భరించ

గలను. చివరిసారిగా ప్రయత్నిద్దామని నా పాత ప్రియురాలు చుక్కమ్మ దగ్గర కెళ్లాను. విఫలుడ నయ్యాను. నా పురుషత్వం మంటగలిసింది. ఈ విపత్కర స్థితికి నా మనసు తట్టుకోలేకపోయింది.

నాన్నా! ప్రకృతిలో పురుషుడికి వరప్రసాదం పురుషత్వం అది లేని మగవాడెందుకు? ఇటువంటివాడికి పెళ్లెందుకు? సంసార జీవితానికి పనికిరాని నపుంసకుడిని నేను. నా జీవితాన్ని చేజేతులా నాశనం చేసుకున్నదే కాక అవహేళనలను భరించి మరో జీవితాన్ని బలిపెట్టలేను. కనుకనే యీ నిర్ణయం తీసుకుని ఆత్మాహుతికి పాల్పడ్డాను.

ఇందెవరి అపరాధమూ లేదు. ఇది నా స్వయంకృతాపరాధం. నన్ను నేనే శిక్షించుకుని వెళ్ళిపోతున్నాను.

నాన్నా! మీరిచ్చిన సర్వ స్వేచ్ఛలను దుర్వినియోగం చేసుకుని దురలవాట్లకు బానిసనై అకాల మృత్యువును బలవంతాన ఆహ్వానించుకున్నాను. మీకు గర్భశోకం మిగల్చి వెళుతున్న యీ చరిత్రహీనుణ్ణి క్షమించండి.

నా యీ విషాదగాథను గుప్తంగా వుంచవద్దని మనవి. తలిదండ్రులు చెమటోడ్చి చదువు సంధ్యలు చెప్పిస్తే, దురలవాట్లకు బానిసలై మాతా పితరులకు వ్యధాకారకులై, దుఃఖభాజనులై సమాజానికి చీడపురుగుల్లా మారే నా బోటి అభాగ్య సోదరులకు నా చరిత్ర ఉపమానం కావాలి. నా యీ గాథ విరజిమ్మిన జీవిత సత్యం జ్యోతిర్మయంగా కొందరు సోదరుల జీవితాలన్నా సన్మార్గం వైపు పయనిస్తే అదే నా ఆత్మకు శాంతి.

అలాగే నా మూలాన అన్యాయం పాలైన సుశీల జీవితాన్ని మీరే సరిదిద్దాలి. మీ స్వంత అమ్మాయిలాగా భావించి ఆమెకు యోగ్యుడైన వాడితో మంచి సంబంధం చూసి వివాహం జరిపించండి. అలా చేస్తారని ఆశిస్తూ వెళ్ళిపోతున్నాను.

ఇట్లు
మీ అభాగ్యపుత్రుడు
శ్యాంసుందర్ రెడ్డి.

రాజా భువనసుందరరెడ్డి "అయ్యో.... ఎంతపని జరిగిందిరా బాబూ!" అంటూ కుప్పలా కూలిపోయాడు.

